# భయం

**నాలో భయం ఆవహించి ఉంది. ఏ పని చెయ్యాలన్నా, ఎవరితోనైనా మాట్లాడాలన్నా భయం. ఎవరితోనూ ఎక్కడికీ వెళ్ళను. అందుకు కారణం చిన్నప్పుడు నాపై ప్రభావం చూపిన సంఘటన.**

* * *

నాన్న పెద్దక్క రమ ఇంటికి తీసుకువెడతాను రడీ అవ్వు అన్నారు. చిన్నతనం వల్ల ఊరు వెడదామనే సరదా తప్ప ఏమీ తెలీదు. అక్క ఇంటికి రైల్లో వెళ్ళాం. బావగారు, అక్కయ్య సాదరంగా నాన్నను, నన్ను ఆహ్వానించారు. అమ్మ తయారు చేసి ఇచ్చిన తినుబండారాలు ఇచ్చాము. అక్కయ్య వాటిని తీసుకెళ్ళి లోపల పెట్టింది. నన్ను లోపలికి పిల్చి నా గౌనుకున్న జేబుల నిండా వేరుశనగాలు వేయించి పోసింది. "ఆడుకుంటూ ఉండు నాన్నతో మాట్లాడతాను" అనేసి వెళ్ళింది.

సాయంత్రం అయ్యింది. రైలుకు టైమవ్వడంతో నాన్న, నేను అక్క, బావతో చెప్పి స్టేషన్‌కు బయలుదేరాము. నాన్న రిక్షా బేరమాడి స్టేషన్‌ను పోనివ్వమని చెప్పి దారిలో ఒక చోట ఆగాలి అని చెప్పారు. నాకు అర్థం కాలేదు. ఎందుకు ఆపమన్నారో. రిక్షా ఆగింది. నాన్న దిగి

"ఇప్పుడే వస్తాను! ఇక్కడే ఉండు. జాగ్రత్త" అని చెప్పి వెళ్ళారు. రిక్షా అబ్బాయి వెనుకకు తిరిగి నాన్న వెళ్ళిన వైపు చూసి తనలో తను నవ్వుకుంటున్నాడు. అలా ఎందుకు నవ్వుకుంటున్నాడో నాకు అర్థం కాలేదు. నేను రిక్షాలోనుంచి నాన్న వెళ్ళిన వైపు చూసేసరికి అక్కడ నాన్న కల్లు దుకాణం దగ్గర కూర్చుని సీసా ఎత్తి కల్లు తాగుతున్నారు. నేను ఆ దృశ్యం చూసి వణికిపోయాను. చిన్న పిల్లనయిన నన్ను రిక్షాలో వదిలేసి తన సుఖం కోసం పరాయి ఊర్లో ఇలా కల్లు తాగడం చూసి భయమేసింది. ఇంకెప్పుడూ నాన్నతో వంటరిగా రాకూడదు అనిపించింది. ఇంటికి రైల్లో క్షేమంగానే తీసుకు వచ్చారు కానీ నా భయం ఇప్పటికీ తగ్గలేదు.

చీకట్లో, తెలియని ఊర్లో జరగరానిది జరిగితే బాధ్యులెవరు? ఏమీ తెలియక వెళ్ళిన నాదా? నాన్న సంగతి తెలియక నన్ను పంపిన అమ్మదా? బాధ్యత మరిచి తన స్వార్థం చూసుకున్న తండ్రిదా?

**వి.శుభ (విశాఖపట్నం)**

మాట వాళ్లతో చెప్పాను.

నేను చెప్పింది వాళ్లకి నచ్చినట్లు లేదు. మౌనంగా ఉండిపోయారు.

"పోనీ ఏం చేద్దామో మీరే చెప్పండి?" అన్నాను వాళ్ల నిర్ణయం తెల్సుకుందామని.

"ఎవరినో నమ్మి పొలాన్ని అప్పజెప్పడం అంత మంచిది కాదేమో. దాని బదులు మాగాణిని అమ్మేస్తే.." చివరిగా నాన్చినదే వాళ్ల ఉద్దేశ్యమని మెల్లగా చెప్పారు.

'ఎవరినీ నమ్మలేం' అని వాళ్లు అన్న తర్వాత కూడా వాళ్లపై నాకేమాత్రం సందేహం కలుగలేదు. అందుకు కారణం పుత్రవాత్సల్యపు మమకారం అనే మైకం నన్ను కమ్మేసి వుండడం వల్ల కాబోలు.

నేను కాసేపు ఆలోచనలో పడ్డాను.

ఇంతలో "పోస్ట్..." అంటూ పోస్ట్‌మేన్ ఒక లెటర్ ఇచ్చి వెళ్లాడు.కవర్‌పై చిరునామా రాసిన చేతివ్రాత చూసి అది నా మిత్రుడు సోమశేఖర్ నుండి వచ్చిందని అర్థమైంది.

మేమిద్దరం స్కూలు టీచర్స్‌గా చాన్నాళ్లు కలిసి పనిచేసాం. ఆ స్నేహం దినదినప్రవర్ధమానమై మా మధ్య 'ఆత్మబంధుత్వం' బలపడింది. కాలక్రమేణా వాడు వైజాగ్‌లోనూ, నేను రాజమండ్రిలోనూ స్థిరపడ్డాం. చాలారోజులుగా ఇలా ఉత్తరాల ద్వారానే కలుసుకుంటున్నాం. సెల్‌ఫోన్‌లు, కాయిన్ బాక్సులు ఎంత అందుబాటులో కొచ్చినప్పటికీ ఒకరి భావాలు ఒకరికి వ్యక్తపరచడానికి, మంచి అనుభూతులు పదికాలాల పాటు పదిల పరుచుకోవడానికి ఉత్తరానికేదీ సాటిరాదని మా ఇద్దరీ అభిప్రాయం. ఉత్తరం చించి చదవడం ప్రారంభించాను.

"మిత్రుడు రాఘవయ్యకు వ్రాయునది. నీతో ఒకసారి మాట్లాడాలని వుంది. వెంటనే రాగలవు" అని వుంది.

నాకు విషయమేమీ అర్థం కాలేదు. తనెప్పుడూ ఇలా వ్రాయలేదు. వెంటనే క్షణం కూడా ఆలస్యం చేయకుండా బయలుదేరి వెళ్లాను.

అక్కడికి వెళ్లాక తెల్సింది. ఈరోజు అందిన ఉత్తరమే నా మిత్రుడు నాకు వ్రాసిన చివరి ఉత్తరం అని.

పాడెమీద శవాన్ని చూసి నా శరీరంలో రక్తం కూడా స్తంభించిపోయినట్లుగా అనిపించింది. కడచూపు చూస్తుంటే నాకళ్లనిండా నీళ్లు కమ్మేసాయి. బాధతో గుండె బరువెక్కింది.

'హఠాత్తుగా ఎలా చనిపోయాడో' అక్కడా అటూ, ఇటూ తిరిగి హడావుడి పడ్తున్న సోమశేఖర్ ముగ్గురు కొడుకులను అడిగి, సానుభూతి తెలియపరుద్దామని వెళ్లబోతుంటే అక్కడ గుమిగూడిన జనం నోళ్లలోంచి వినకూడని మాటలు వినబడేసరికి స్థాణువులా నిల్చుండిపోయాను.

కన్నబిడ్డల్ని నమ్మి ఉన్న ఆస్తి అంతా ఊడ్చి ఇస్తే, ఆనాడు నవ్వుతూ రూపాయిల కట్టలని అందుకున్న చేతులు, తల్లి అనారోగ్యాన్ని బాగు చేయించమని అడిగిననాడు, మా వద్ద ఖాళీ చేతులే ఉన్నాయని పొమ్మంటే..పాపం..సోమశేఖర్ తట్టుకోలేక, భార్య చనిపోయి వారం తిరక్క ముందే మనోవ్యథతో పైలోకానికి పయనమయ్యాడని అంటుంటే...

ఆ మాటలు నా మెదడుని ఈటెల్లా పొడవడం ప్రారంభించాయి ఆ క్షణం నుంచి.

ఇంటి ముందు ఒక చెట్టు ఎండకి గొడుగులా నీడనిచ్చి, చల్లనిగాలి నిచ్చి సేదతీర్చి, తినడానికి తీయని ఫలాలను అందించిన వృక్షం హఠాత్తుగా ఆకులు రాల్చి మోడైపోతుంటే ఆ దృశ్యం చూడడానికే ప్రాణం విల విల లాడుతుంది. అలాంటిది జన్మనిచ్చిన తల్లిదండ్రులు మంచంపై పడి మూలుగుతుంటే, పోతే పొండి! మీతో మాకేం పనుంది! అని వదిలేసే వాళ్ళు కొడుకులా? కసాయివాళ్లా? నా హృదయాంతరాలల్లో అంతర్మథనం మొదలైంది.

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. ఎవ్వరితో మాట్లాడాలనిపించలేదు. అప్రతిహతంగా కొనసాగుతున్న ఆలోచన తరంగాలలో ఓ వైపు నా కొడుకులు, మరోవైపు సోమశేఖర్.

ప్రక్కింట్లో దొంగలు పడితే మనింటి తాళాలు గట్టిగా వేసుకున్నట్లు ప్రాణమిత్రుడి మరణం చూసి కూడా నా రక్తం పంచుకు పుట్టిన వాళ్లని ఎలా నమ్మాలి? అదే ఆలోచన మెదడును కొన్ని వందల సార్లు వేడెక్కించింది.

అలా..అలా..చివరికి ఓ స్థిరమైన నిర్ణయం పుట్టింది. అసలెందుకు నమ్మాలి! నమ్మెందుకు మోసపోవాలి? ఉన్న ఆస్తి వాళ్ల చేతుల్లో పెట్టి రేపొద్దున్న మనకేదైనా అవసరమో, అనారోగ్యమో వస్తే దేహి అని ఎందుకు అడుక్కోవాలి? వాళ్ల ముందు భిక్షగాళ్లలా మారే దుస్థితి ఎందుకు తెచ్చుకోవాలి?

నా కొడుకులు మంచివాళ్లే అయుండొచ్చు. కానీ రేపొద్దున్న డబ్బు వాళ్లని చెడ్డవాళ్లుగా మార్చే అవకాశం వుందని సాటి వాళ్లని చూస్తే అర్థమైనప్పుడు తెలిసి కూడా తప్పెందుకు చేయాలి? అని నిర్ణయించుకున్నాను.

"భూమి అమ్మడం, లేదా కౌలుకి ఇవ్వడం నాకెందుకో ఇష్టపడట్లేదు. కొన్నాళ్లపాటు నేను కూడా ఈ ఊరిలోనే ఉండాలని నిర్ణయించుకున్నాను. మీరు కూడా ఇంటిల్లిపాదీ సంవత్సరానికి ఒకట్రెండుసార్లు వచ్చి చూసి వెళ్లండి. నా తదనంతరం నా ఆస్తికంతటికి హక్కుదారులు మీరేకదా!" అని మా అబ్బాయిలిద్దరికీ చెప్పాను.నా మాటకు ఏమాత్రం అభ్యంతరం చెప్పలేదు. "మీ ఇష్టం నాన్నా" అని తలూపారు.

ఏదేమైనా ఎవరి జాగ్రత్తలో వాళ్లుండడం శ్రేయస్కరం!

**-గుజ్జు సురేష్‌రెడ్డి (రాజగోపాలపురం)**